


# వ్యూహలక్ష్మీ మహామంత్రం

1. శ్రీమహాలక్ష్మీ మాతకు కరుణ ఎక్కువ, అందుకే అమ్మవారికి అవ్యాజకరుణా మూర్తి అని పేరు, అనగా ఏ వంక లేకుండా మనల్ని ప్రేమిస్తుంది, ఆదరిస్తుంది.

2. అటువంటి తల్లిని సులభంగా ప్రసన్నం చేసుకోవడానికి ఒక మంత్రం ఉన్నది.

3. ఆ మంత్రాన్ని వ్యూహలక్ష్మీ మహా మంత్రం అని అంటారు. ఆ మంత్రాన్ని భక్తితో అనుష్ఠించిన వారు ఐశ్వర్యం పొందుతారు.

4. శ్రీ మహావిష్ణువు వక్షస్థలం పైన ఎడమ వైపున వ్యూహలక్ష్మీ అమ్మవారు ఉంటారు.

5. శత్రువుల వలన రాజ్యం పోగొట్టుకున్న పాండవ వంశస్థుడు శంఖునునికి సనత్కుమారుడు అనే ఋషి ఈ మంత్రాన్ని ఇచ్చాడు. ఆ మంత్రన్ని జపించడంతో శంఖునుడు రాజ్యాన్ని తిరిగి పొందాడు.

6. స్కాందపురాణం లో ఆత్మారాముడు అనే పేదవాడు ఈ మంత్రాన్ని జపించి సంపదలని పొందాడు అని ఉన్నది.

7. శీఘ్రంగా లక్ష్మీ కటాక్షం పొందాలంటే 40 రోజులు విడిచిపెట్టకుండా 1000 సార్లు జపించాలి.

**8. తిరుమల స్వామి పుష్కరిణిలో స్నానం చేసి అక్కడ 1000 సార్లు జపం చెయ్యటం వలన శీఘ్రముగా సంపదలు పొంది కష్టాల నుండి బయట పడుతారు. ఆత్మారాముడు, శంఖనుడు పుష్కరిణి దగ్గరే జపం చేసి లక్ష్మీ అనుగ్రహం పొందారు.**

**9. 10,000 ల సార్లు చెయ్యటం వలన ఉద్యోగం లేనివారికి ఉద్యోగం, 1,00,000 సార్లు చెయ్యటం వలన లక్ష్మీ సాయుజ్యం పొందుతారు.**


ఓం శ్రీ ఓం నమః పరమలక్ష్మై
విష్ణు వక్షః స్థితాయై, రమాయై
ఆశ్రిత తారకాయై, నమో
వహ్నిజాయై నమః

http://srivaddipartipadmakar.org/ WhatsApp 7204287000